స్వచ్ఛ తెలంగాణ! స్వచ్ఛ హైదరాబాద్!

ప్రియమైన తెలంగాణ వాసులారా ! హైదరాబాద్ ప్రజలారా ! గత నాలుగు రోజులుగా జంట నగరాలలో జరుగుతున్న స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమానికి రాజకీయనాయకులు, సినీప్రముఖులు, టీచర్స్, పోలీస్, ప్రజలు అందరు ఒక్కటై ,హైదరాబాద్‌ను శుభ్రం చేస్తున్నారు. ఈ కార్యక్రమము విజయవంతం కావటానికి మన ప్రియతమ ముఖ్యమంత్రి కేసిఆర్ ముందుకొచ్చి ఇది ఉద్యమంలా కొనసాగటానికి స్ఫూర్తిగా నిలిచారు. దీనిలో భాగంగా ఇంట్లో చీపురు పట్టని మగవాళ్ళు కూడా రోడ్లు శుభ్రం చేస్తున్నారు.ఇది ఎంతో హర్షనీయం. ఇందుకు మన ముఖ్యమంత్రి గారిని మనం అభినందించాలి. ఈ కార్యక్రమాన్ని రోజువారీ కార్యక్రమంగా చేస్తేబాగుంటుంది.

అలాగే ఈ కార్యక్రమాన్ని రోజువారీ పనిగా మార్చటానికి ఒక ప్రణాళిక అవసరం. ఈ ప్రణాళిక అలవాటుగా మలచుకోవటానికి వీలుగా అధికారులు స్వచ్ఛహైదరాబాద్ పాలసీగా ముందుకు రావాలి. స్వచ్ఛంద సంస్థలకు,సామాన్య పౌరులకు ఉన్న సంభంధంపై మనకు స్పష్టమైన అవగాహన ఉండాలి. మా సంస్థకు సంభందించినంత వరకు గత ఆరు సంవత్సరాలుగా రోడ్లపైన ఉండే ఆడపిల్లలు,మగపిల్లలుకోసం వసతి గృహాలను నిర్వహించినది.వీటిని స్నేహఘర్, రెంబో హోమ్స్ అంటారు. మా సంస్థ సికింద్రాబాద్ ప్రాంతంలో నాలుగు హోమ్స్ నడుపుతుంది. అన్నీ ప్రభుత్వ పాఠశాలలో నడుస్తున్నవి. మేము ఈ హోమ్స్ మొదలు పెట్టే నాటికి ఈ పాఠశాలలు తక్కువ పిల్లలతో లేదా పిల్లలు లేకుండా ఖాళీగదులతో ఉండేవి.

నేటికి హైదరాబాద్‌లో అనేక ప్రభుత్వ పాఠశాలలోని గదులు ఖాళీగా ఉన్నవి. సైన్స్‌లాబ్స్ బూజువట్టి ఉన్నవి.అలాగే మరుగుదొడ్లు సరియైన నిర్వహణలేక, నీరులేక,తలుపులులేక ఉద్యోగులకు అనేక రకాలుగా ఇబ్బంది అవుతుంది. దీని వలన 6వ తరగతి నుండే ఆడపిల్లల డ్రాప్‌అవుట్ ఎక్కువగా ఉన్నది. ఎన్నో సంస్థలు ఈ విషయం మీద అనేక సార్లు పరిశోధన చేసి ప్రభుత్వానికి సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగింది.

అయితే స్వచ్ఛ హైదరాబాద్ అనే కార్యక్రమం విద్యాశాఖమాత్యులు,అధికారులు ఒక నిరంతర అలవాటుగా మలచుకోవాలి. దీనికి ముఖ్యంగా ప్రభుత్వవిద్యాశాఖ, మంత్రులు,అధికారులు ప్రభుత్వ స్కూల్స్ టాయిలెట్స్, క్లీనింగ్, డ్రింకింగ్ వాటర్,దీనికి సంభందించిన నిదులు కేటాయించి దుర్వినియోగం కాకుండ తగిన జాగ్రత్తలు తీసుకోని ప్రభుత్వ పాఠశాలల పరిస్థితులను మెరుగు పరిస్తే స్వచ్ఛ హైదరాబాద్ కల నిజం చేసుకోవచ్చు.

పాఠశాలలో ఎక్కడెక్కడ గదులు ఖాళీగా ఉన్నవో అక్కడవసతి గృహాలను ఏర్పాటు చేసి స్వచ్ఛంద సంస్థలను ఆహ్వానించి అక్కడ ఈ పిల్లలకు వసతి ఏర్పాటు చేసి అదేస్కూలుకు చుట్టుపక్కల ఉన్న పిల్లలను పంపించి విద్య అందిస్తే బాగుంటుంది. దీన్ని ప్రభుత్వం ఒక అవకాశంగా వినియోగించుకోవచ్చును.ఇందుకు ప్రభుత్వం ఒక సర్వే నిర్వహించాలి.అలాగేదీనిలో బాలకార్మికులు,భిక్షాటన చేసేవారు చదువుకోవచ్చును.దీని వలన అక్షరాస్యత పెరుగుతుంది.నిరక్షరాస్యులను తగ్గించే అవకాశం ఉన్నది.నగర పౌరులంతా వారి చుట్టుప్రక్కల ఉన్న సమస్యలను ప్రభుత్వం ముందుకు తీసుకెళ్ళడం వలన ప్రజల యొక్క పరిస్థితులను మార్చుకోవడానికి అవకాశం ఉంది.స్వచ్ఛ హైదరాబాద్‌ని పునఃపరిశీలన చేయాలని, దీనికి 4 రోజుల పనిగాకాకుండా 5 సం॥ ల ప్రణాళికగా చేసుకుంటే ఉపయోగకరంగా ఉంటుంది. అలాగే సులబ్ కాంప్లెక్స్ ,చెత్తకుండీలను సరియైన పద్ధతిలో వాడేటట్లు చేయాలి.

ప్రభుత్వం వెంటనే స్పందించాలి. పాఠశాలలో పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగు పరచి, పేద పిల్లల కోసం వీలైన చోట వసతులు కల్పించి, పున: పరిశీలన చేయాలి. అవసరమైన నిధులు కేటాయించాలి.


## SANNIHITA

CENTER FOR WOMEN & GIRL CHILDREN SOCIETY (Regd . No. 1653/2000 FEB) E- mail : sannihitaindia @ yahoo.com

ushajayaprada@gmail.com Phone : 040 - 27905035 , 8790063904

Our Branches : 1) Sannihita Girls - Tukaram Gate - Secuderabad.

2) Sannihita Girls - Parklane - Secunderabad

3) Sannihita Girls Home - Maclodguda -Secuderabad

4) Sannihita boys Home - Trishulpark -Bollaram